మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 98 శనివారం 20 - 09 - 2025 పేజీలు: 8 వెల: 4

## కొత్తగా 1500 బస్సుల కొనుగోలుకు నిర్ణయం



2 లో..



### వీధి వ్యాపారికి, సీఈఓకి
## ఒకే టెక్నాలజీ

### టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ

మన గళం, న్యూఢిల్లీ : దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు. గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ

2 లో..

# ముగ్గురు సైబర్ నేరగాళ్ల అరెస్టు

- దాదాపు రూ. 4 కోట్లు దోచుకున్న తెలంగాణ కేటుగాళ్లు
- వివరాలు వెల్లడించిన టూటౌన్ సీఐ నాగరాజారావు





మనగళం, కర్నూలు క్రైం : ముగ్గురు సైబర్ నేరగాళ్లను కర్నూలు టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు రూ. 4 కోట్లు దోచుకున్న ఈ కేటుగాళ్ల వివరాలను శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టూటౌన్ సీఐ నాగరాజారావు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూలు జిల్లా, కల్వకుర్తి టౌన్, బలరాం నగర్ చెందిన చిక్కిరి మల్లేశ్, కల్వకుర్తి మండలం, బలరాం నగర్ కు చెందిన పెరుమాళ్ల మేరీ, కల్వకుర్తి మండలానికి చెందిన ముమొల్లరి మల్లి గ్రూపుగా ఏర్పడి సైబర్ నేరాలకు పాల్పడ్డారు. అక్రమంగా డబ్బులు సంపాధించాలని కుట్ర పన్ని, సంయుక్తరెడ్డి పేరుతో ఒక ట్విట్టర్ అక్కౌంట్ ఓపెన్ చేసి, న్యూడ్ వీడియో కాల్స్ పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు టౌన్ లోని ఒక వ్యక్తిని కూడా ట్రాప్ చేసి న్యూడ్ వీడియో కాల్స్ మాట్లాడారు. విలువైన పొలాలు తక్కువ దరకే అమ్ముతాము అని నమ్మించి పలు దఫాలుగా ఫిర్యాది ని మరియు అతని కుటుంబ సభ్యులను చంపుతాము అని బెదిరించారని సీఐ తెలిపారు. బలవంతంగా ఫిర్యాది నుండి సుమారుగా రూ.3,80,00,000/- (అక్షరాల మూడు కోట్ల ఎనబై లక్షల రూపాయలు) అక్రమ వసూళ్లు చేసుకున్నారని చెప్పారు. అందులో నుండి రూ.41,26,000/- (అక్షరాల నలభై ఒక్క లక్షల ఇరవై ఆరు వేల రూపాయలు) విలువ కలిగిన రెండు కార్లు, ఒక మోటార్ సైకల్, బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. మిగిలిన రూ.33,874,000/- (అక్షరాల మూడు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల డెబ్బె నాలుగు వేల రూపాయలు) లను ముగ్గురు కలిసి జల్సాలకు వాడుకున్నారని సీఐ వివరించారు. ఈ మేరకు రెండు కార్లు, ఓ బైక్, ల్యాప్ ట్యాప్, మూడు సెల్ ఫోన్‌లు, బంగారు ఆభరనాలు స్వాధీనం చేసుకున్నామని సీఐ చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ నాగరాజారావు సూచించారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐ మల్లికార్జున, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

### భారత్ దాడి నిజమే..
## మా స్థావరం ధ్వంసమైంది..



- పాక్ బండారం బయటపెట్టిన లష్కరే ఉగ్రవాది..
- భారత్ దాడిని అంగీకరించిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థల గుట్టు ఒక్కొక్కటిగా రట్టవుతోంది. కొన్ని రోజుల క్రితం జైషే మహమ్మద్ (జేఈఎం) కమాండర్ భారత సైన్యం దాడుల గురించి నిజాలు వెల్లడించగా, తాజాగా లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వంతు వచ్చింది. భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దాడిలో తమ ప్రధాన స్థావరం పూర్తిగా ధ్వంసమైందని లష్కరే కమాండర్ ఖాసిం స్వయంగా అంగీకరించడం సంచలనం సృష్టిస్తోంది. ఈ ఒప్పుకోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాకిస్థాన్ మరోసారి అంతర్జాతీయంగా ఇరకాటంలో పడింది. సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న ఒక వీడియోలో, లష్కరే కమాండర్ ఖాసిం పాకిస్థాన్‌లోని మురిద్కేలో

2 లో..

# రాష్ట్రంలో కరువన్నదే లేకుండా చేస్తాం..

- భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉంది
- నదుల అనుసంధానం ద్వారానే నీటి కొరత లేకుండా ఉంటుంది
- సరైన నీటి వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయి
- సీఎం చంద్రబాబు నాయుడు



మన గళం, అమరావతి : రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నీటిని సమర్థంగా నిర్వహిస్తే ఏ జిల్లాలోనూ కరవు అనే మాట రాదని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ద్వారానే నీటి కొరత లేకుండా ఉంటుందని, వ్యవసాయానికి లాభం కలుగుతుందని తాను బలంగా నమ్ముతానని చంద్రబాబు అన్నారు. ఇవాళ ఆయన అసెంబ్లీలో అనేక అంశాలపై మాట్లాడారు. ఇప్పటికే గోదావరి, కృష్ణాని అనుసంధానం చేసాం.. రాష్ట్రంలో ఉన్న అన్ని నదులని అనుసంధానం చేస్తామని హామీ ఇస్తున్నా అని చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. సరైన నీటి వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చంద్రబాబు చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చామని, డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చన్న చంద్రబాబు.. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తామన్నారు. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించామని చంద్రబాబు వెల్లడించారు.

శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు-నగరికి, మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించామని చంద్రబాబు చెప్పారు. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించామని, హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటి వరకు రూ.13 వేల కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. దీని ద్వారా 40 టీఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నామని చంద్రబాబు అన్నారు.

## భారత్ మాకు అత్యవసర భాగస్వామి

### అమెరికా చైనా కమిటీ చీఫ్‌తో భారత రాయబారి వినయ్ క్వత్రా భేటీ



మన గళం డెస్క్ : ప్రపంచ భద్రత విషయంలో భారత్ తమకు అత్యంత కీలకమైన, అత్యవసరమైన భాగస్వామి అని అమెరికా స్పష్టం చేసింది. చైనా వ్యవహారాలపై ఏర్పాటైన అమెరికా ప్రతినిధుల సభ సెలెక్ట్ కమిటీ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. చైనా దురాక్రమణను నేరుగా ఎదుర్కొన్న దేశంగా భారత్ పాత్ర ఎంతో ముఖ్యమని నొక్కి చెప్పింది. అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వత్రాతో, చైనా పై ఏర్పాటైన కమిటీ అధిపతి జాన్ ములెనార్ ఇటీవల సమావేశ

2 లో..

### నాలా ఫీజు రద్దు చట్ట
## సవరణకు ఆమోదం



- వాహనమిత్ర కింద రూ.15 వేల సాయానికి గ్రీన్ సిగ్నల్
- అసెంబ్లీలో ప్రవేశపెట్టే 13 బిల్లులకు ఆమోదముద్ర

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. ఈ భేటీలో ప్రజలకు లబ్ధి చేకూర్చే పలు ముఖ్యమైన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. వీటిలో ప్రధానంగా వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు మార్చేటప్పుడు విధించే నాలా (వ్యవసాయేతర భూముల మదింపు) ఫీజును రద్దు చేసేందుకు ఉద్దేశించిన చట్ట సవరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సమావేశంలో తీసుకున్న ఇతర నిర్ణయాలను రాష్ట్ర హోంమంత్రి అనిత మీడియాకు వెల్లడించారు. వాహనమిత్ర

2 లో..

### ఉల్లి రైతుల సమస్యలపై
## అసెంబ్లీలో చర్చ చేపట్టాలి

- ఉల్లి ధరల సంక్షోభంపై కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ధ్వజం





మన గళం, అమరావతి : రాష్ట్రంలో ఉల్లి రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయారని, వారిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస ధర లేక రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే, ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆమె మండిపడ్డారు. ఉల్లి రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి తగలకుండా పోదని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. "ఎకరాకు లక్షా 20 వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఉల్లి పండిస్తే, కిలోకి 50 పైసలు, క్వింటాకు 50 రూపాయలు కూడా దక్కని దారుణ పరిస్థితి నెలకొంది. దీనివల్ల రైతుకు ఎకరానికి కేవలం 3 వేల రూపాయలు మిగిలి, లక్షా 15 వేల నష్టం వస్తోంది. ఇంతటి నష్టాలతో రైతు ఎలా బతకాలి?" అని షర్మిల ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కర్నూల్ మార్కెట్‌లో దళారులతో సంబంధం లేకుండా క్వింటాకు రూ.1,200

2 లో..

## వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు.

అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు.

గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళ్లు, ఇ-ధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు.

దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

## భారత్ దాడి నిజమే.. మా స్థావరం ధ్వంసమైంది..



నిర్మాణంలో ఉన్న ఒక ప్రదేశం ముందు నిలబడి మాట్లాడాడు. "భారత్ జరిపిన దాడిలో ధ్వంసమైన మర్కజ్ తైబా శిథిలాలపై నేను నిలబడి ఉన్నాను. దీని పునర్నిర్మాణ ప్రక్రియ కొనసాగుతోంది. దేవుడి దయతో, ఈ మసీదును మునుపటి కంటే పెద్దదిగా నిర్మిస్తాం" అని పేర్కొన్నాడు. గతంలో ఈ స్థావరంలో ఎందరో ముజాహిదీన్లు, తలబాలు శిక్షణ పొంది విజయం సాధించారని కూడా ఖాసిం అంగీకరించాడు. ఈ ఏడాది మే 7న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మంది పౌరులను హతమార్చిన ఘటనకు ప్రతీకారంగా, భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పీవోకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఏకకాలంలో దాడులు జరిపింది. ఇందులో భాగంగానే మురిద్కేలోని లష్కరే ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసింది. అయితే, ఆ భవనాన్ని ఉగ్రవాద సంస్థ ఇకపై ఉపయోగించడం లేదని పాకిస్థాన్ బుకాయించే ప్రయత్నం చేసింది.

మరో వీడియోలో లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరి మాట్లాడుతూ మురిద్కే స్థావరం పునర్నిర్మాణానికి పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం నిధులు సమకూరుస్తున్నాయని చెప్పడం గమనార్హం. ఈ వాదనలకు బలం చేకూరుస్తూ లష్కరే తన ప్రధాన కార్యాలయాన్ని రహస్యంగా పునర్నిర్మిస్తోందని భారత నిఘా వర్గాలు కూడా ధ్రువీకరించాయి. 2026 ఫిబ్రవరి 5న (కశ్మీర్ సాలిడారిటీ డే) ఈ కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం.

గతంలో జైషే మహమ్మద్ కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ కూడా ఇలాగే ఒక వీడియోలో మాట్లాడుతూ బహావల్‌పూర్‌పై జరిగిన దాడుల్లో జేఈఎం చీఫ్ మసూద్ అజార్ కుటుంబం 'ఛిన్నాభిన్నమైంది' అని అంగీకరించాడు. ఆపరేషన్ సిందూర్‌లో చనిపోయిన వారి అంత్యక్రియలకు పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ స్వయంగా జనరల్స్‌ను పంపారని కూడా అతను తెలిపాడు. ఇలా ఉగ్రవాదులే స్వయంగా నిజాలు బయటపెడుతుండటంతో, ఉగ్రవాదానికి అండగా నిలుస్తున్న పాకిస్థాన్ వైఖరి మరోసారి బహిర్గతమైంది.

## భారత్ మాకు అత్యవసర భాగస్వామి



మయ్యారు. ఈ భేటీ అనంతరం కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య రక్షణ, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించినట్లు తెలిపింది. అదే సమయంలో, కీలక తయారీ రంగాలను చైనా నుంచి ఇతర దేశాలకు తరలించడంపైనా ఇరు పక్షాలు చర్చించుకున్నాయి. ఈ భేటీపై ములెనార్ మాట్లాడుతూ, "చైనా దురాక్రమణను, దాని దౌర్జన్యాలను భారత్ నేరుగా ఎదుర్కొంది. అందుకే ప్రపంచ భద్రతలో ఆ దేశం అమెరికాకు ఎంతో ముఖ్యమైన భాగస్వామి" అని పేర్కొన్నట్లు కమిటీ వెల్లడించింది. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో రక్షణ పరిశ్రమ సంబంధాలు బలపడటం అమెరికా ప్రజల భద్రతకు కూడా ఎంతో మేలు చేస్తుంది" అని ఆయన అన్నట్లు తెలిపింది. ప్రమాదకరమైన చైనా టెక్నాలజీని, సోషల్ మీడియా యాప్‌లను కట్టడి చేయడంలో భారత్ ఒక గ్లోబల్ లీడర్‌గా నిలిచిందని ములెనార్ ప్రశంసించారు. గల్వాన్ ఘర్షణల తర్వాత భారత్ టిక్‌టాక్ సహా అనేక చైనా యాప్‌లను నిషేధించిన విషయాన్ని ఈ సందర్భంగా కమిటీ గుర్తుచేసింది. ఈ చర్చల్లో క్వాడ్ కూటమి బలోపేతం వంటి అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు కమిటీ వివరించింది. భవిష్యత్తులో ఇరు దేశాల ఉమ్మడి ప్రయోజనాల దృష్ట్యా ఈ భాగస్వామ్యం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని భారత రాయబారి క్వాత్రా కూడా పునరుద్ఘాటించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# నాలా ఫీజు రద్దు చట్ట సవరణకు ఆమోదం

పథకం కింద ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం అందించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసిందని ఆమె తెలిపారు. దీంతో పాటు రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల వేగవంతమైన అమలు కోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి కూడా కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు వీలుగా మొత్తం 13 బిల్లులకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని హోంమంత్రి వివరించారు. వీటిలో ఏపీ జీఎస్టీ బిల్లు 2025కు సంబంధించిన సవరణలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలో ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన తేదీలను ఖరారు చేసే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# ఉల్లి రైతుల సమస్యలపై అసెంబ్లీలో చర్చ చేపట్టాలి

చెల్లిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ఆ హామీని గాలికొదిలేసిందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ఒక్క కిలో ఉల్లిని కూడా కొనుగోలు చేయలేదని ఆమె దుయ్యబట్టారు. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు. కానీ ఆ ఉల్లి పండించిన రైతే ఉరి వేసుకునే దుస్థితికి ప్రభుత్వం తీసుకొచ్చింది. గిట్టుబాటు ధర లేక, కనీసం రవాణా ఖర్చులు కూడా రాక రైతులు మార్కెట్‌లోనే ఉల్లిని వదిలేసి వెళుతున్నారు. వారి కళ్లలో ఆనందం నింపుతామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇప్పుడు వారిని కన్నీళ్లపాలు చేస్తున్నారు" అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సినిమా బెనిఫిట్ షోల టికెట్ ధరలు పెంచడంపై ఉన్న శ్రద్ధ, అన్నదాతకు గిట్టుబాటు ధర కల్పించడంపై లేకపోవడం బాధాకరమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆమె స్పష్టం చేశారు. అసెంబ్లీలో ప్రభుత్వ విజయాల గురించి డబ్బా కొట్టుకోవడం మాని, ఉల్లి రైతుల కష్టాలపై చర్చ చేపట్టాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఇస్తామని ప్రకటించిన రూ.1200 గిట్టుబాటు ధరను తక్షణమే రైతులకు చెల్లించాలని, కర్నూల్ మార్కెట్‌లో దళారుల దోపిడీని అరికట్టాలని షర్మిల డిమాండ్ చేశారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అందరికీ అందుబాటులో ఉంటుంది

మన గళం, అమరావతి : రాష్ట్రంలో కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకునే విషయంలో ఏ ఒక్కరినీ లక్ష్యంగా చేసుకోబోమని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదే సమయంలో, నిబంధనలు అతిక్రమించే పరిశ్రమలపై మరీ కఠినంగా వ్యవహరిస్తే చాలా కంపెనీలు మూతపడిపోయే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ అడిగిన ప్రశ్నకు పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అందుబాటులో ఉండడం లేదంటూ బోండా ఉమ చేసిన వ్యాఖ్యలపై పవన్ స్పందించారు. "కాలుష్య నియంత్రణ మండలి అందుబాటులో ఉండదనే మాట సరికాదు. ఆయన తన మాటలు సరిదిద్దుకోవాలేమో తెలియదు కానీ, ఒక్క మాట చెప్పదలచుకున్నాం. కాలుష్య నియంత్రణ మండలి అంటే పరిశ్రమలకు మాత్రమే సంబంధించినది



అనుకుంటాం. కానీ ఇది ప్రజలకు కూడా సంబంధించినది. నేను బాధ్యత తీసుకున్నాక, ఎవరు వెళ్లినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయం అందరికీ అందుబాటులో ఉంచాం" అని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఉన్న సమస్యలను కూడా పవన్ కల్యాణ్ అంగీకరించారు. బోర్డులో తీవ్రమైన సిబ్బంది కొరత, నిధుల సమస్య ఉందని ఒప్పుకున్నారు. ఈ ఇబ్బందులను సభ్యులు కూడా అర్థం చేసుకోవాలని కోరారు. త్వరలోనే సిబ్బంది నియామకాలు చేపట్టి, బోర్డు పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని సభకు హామీ ఇచ్చారు.

ఇక, రాంకీ సంస్థ నిబంధనలు ఉల్లంఘించిన విషయంలో ఇప్పటికే చర్యలు తీసుకున్నాం, వారికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశాం" అని తెలిపారు. అయితే, కేవలం ఒక సంస్థనో, ఒక వ్యక్తినో లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చి చెప్పారు. కేవలం వైసీపీకి సంబంధించిన వ్యక్తుల కంపెనీలనే లక్ష్యంగా చేసుకోకుండా, రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలు పాటించని ప్రతి ఒక్కరిపైనా సమానంగా చర్యలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ చర్యల వల్ల పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని కూడా భరోసా ఇచ్చారు.

# సిట్ అధికారులకు సహకరించని మిథున్ రెడ్డి

### - కొన్ని ప్రశ్నలకు తనకు తెలియదని, గుర్తులేదని మిథున్ రెడ్డి వరస సమాధానాలు

మన గళం, విజయవాడ: మద్యం కుంభకోణంలో కీలక నిందితుడిగా ఉన్న ఏ-4 మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ఇవాళ(శుక్రవారం) విచారించారు. కస్టడీలో తొలి రోజునే సిట్ అధికారులు ఆయనకు పలు కీలక అంశాలపై ప్రశ్నలు సంధించారు. లిక్కర్ స్కాంలో వసూలు చేసిన డబ్బులు మిథున్ రెడ్డి వ్యాపార సంస్థలోకి వెళ్లడంపై ప్రశ్నించిన సిట్.. ఐదేళ్ల కాలంలో కొత్తగా కొనుగోలు చేసిన ఆస్తుల వివరాల గురించీ సమాధానాలు రాబట్టే పయత్నం చేశారు. అయితే, ఈ ప్రశ్నకు ఎన్నికల అఫిడవిట్ లోనే ఆస్తుల వివరాలు ఉంచినట్టు మిథున్ రెడ్డి విచారణలో చెప్పినట్లు తెలుస్తోంది. ఫోన్ గురించి ఆరా తీసిన సిట్ అధికారులు.. మిథున్ రెడ్డి మొబైల్‌నుకి పంపాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కంపెనీలకు డబ్బులు మళ్లింపుపై ప్రశ్నించగా.. తాను ఏ సంస్థలోనూ డైరెక్టర్‌గా లేనని మిథున్ రెడ్డి సిట్‌కు స్పష్టం చేశారని తెలుస్తోంది. అయితే, మరికొన్ని ప్రశ్నలకు తనకు తెలియదని, గుర్తులేదని మిథున్ రెడ్డి వరస సమాధానాలు చెప్పినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అనేక ప్రశ్నలకు మిథున్ రెడ్డి సహకరించలేదని సిట్ అధికారులు చెబుతున్నట్లు తెలుస్తోంది.



# కొత్తగా 1500 బస్సుల కొనుగోలుకు నిర్ణయం

### - సౌకర్యాలపై ఆర్టీసీ ఎండీ ఆరా - 60 డిపోల్లోని బస్సుల్లో 100 శాతం ఓఆర్ నమోదు

మన గళం, అమరావతి : ప్రయాణికులకు మెరుగైన రవాణా సదుపాయాన్ని కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలో కొత్తగా 1500 బస్సులను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారని ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావు పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, గుంతకల్లు, గుత్తి ఆర్టీసీ బస్టాండ్, డిపోను జోన్ ఛైర్మన్ పూల నాగరాజుతో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఇప్పటికే 1050 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరు అయ్యాయని తెలిపారు. అవి మరో నెల రోజుల్లో అందుబాటులోకి రావడానికి అవకాశం ఉందన్నారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతోందని చెప్పారు. అవసరం మేరకే ప్రయాణించాలని ఆ కార్యక్రమం ప్రారంభం రోజున సీఎం చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చిన పిలుపుతో వారు బాధ్యతాయుతంగా వ్యవహరించడం వల్ల విజయవంతమవుతోందని తెలిపారు. ఆ పథకం ప్రారంభానికి ముందు మహిళల సంఖ్య 40 శాతం, పురుషుల సంఖ్య 60 శాతంగా ఉండేదని వివరించారు. ప్రస్తుతం మహిళలు 65 శాతం, పురుషులు సంఖ్య 37 శాతం ఉందని పేర్కొన్నారు. సగటున ఓఆర్ శాతం 69 నుంచి 80 శాతానికి పెరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం బస్సులలో ఓఆర్ శాతం 90గా ఉందని తెలిపారు.

రాష్ట్రంలో 129 డిపోల ఉన్నాయి. కానీ 60 డిపోలలో మాత్రమే 100 శాతం ఓఆర్ నమోదు అవుతోందని అని అన్నారు. ఈనెల రావులపాలెం డిపో పరిధిలో 130 శాతం ఓఆర్ నమోదయ్యిందని వెల్లడించారు. ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నందున సౌకర్యాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. వారికి అనుగుణంగా ప్రయాణ ప్రాంగణంలో తాగునీరు, మరుగుదొడ్లు సదుపాయాలను మెరుగు పరుస్తున్నామని



తెలిపారు. బస్సులు మరమ్మతులకు గురికాకుండా ప్రత్యేక చొరవ చూపుతున్నామని వివరించారు. అంతకు ముందు ఆయన ప్రయాణ ప్రాంగణంలో, ఆర్టీసీ బస్సులోనూ మహిళలతో మాట్లాడారు. అనంతరం ఆయన ఆర్టీసీ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసానిని కలిసిన సందీప్ కుమార్



మనగళం, కర్నూలు సిటీ : వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని వైసీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీగా నియమితులైన చౌలం సందీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాసానికి సందీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కాటసానికి పూలమాల వేసి సత్కరించారు. కష్టపడే కార్యకర్తలను పదవులు వరిస్తాయని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కాటసాని సూచించారు.

# సైకిల్ ట్రాక్ లో క్రీడాకారుల ప్రతిభ




మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ సమీపంలోని జి సింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నందకిశోరె, శిరీష సైకిల్ ట్రాక్ క్రీడా లో చక్కటి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి సైకిల్ ట్రాక్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయుడు శివరాం అభినందించారు. ఈ సందర్భంగా శివరం మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన క్రీడాకారులు ఎస్ జీ ఎఫ్ అండర్ 14 సైకిల్ ట్రాక్ ఈవెంట్ పోటీల లో 14 బాలుర విభాగంలో 8వ తరగతి నందకిషోర్, బాలికల విభాగంలో 9వ తరగతి కే శిరీష మొదటి స్థానాలు సాధించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రతిభ ఘనపరిచి తమ పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఇందుకు కృషిన వ్యాయామ ఉపాధ్యాయుడ శేషాద్రిని హెచ్ ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 100కే ఉల్లి బస్తా

**- 21వ తేదీన కర్నూలు మార్కెట్ యార్డ్ లో విక్రయం**


మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఈ నెల 21వ తేదీన ఆదివారం వంద రూపాలకే ఉల్లిబస్తా (45 కిలోలు) విక్రయిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒక బస్తా వంద రూపాయలకే చాలా చౌకగా లభిస్తున్నందున వ్యాపారస్తులు, స్ట్రీట్ వెండర్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, బజ్జీల కొట్టు నిర్వాహకులు, తదితరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ గా పీబీవీ సుబ్బయ్య



మనగళం, కర్నూలు సిటీ : కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితా ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కర్నూలు జిల్లాకు చెందిన జనసేన పార్టీ నాయకులు పీబీవీ సుబ్బయ్య రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడ గొల్లపూడి బీసీ సంక్షేమ భవనంలో ప్రమాణ స్వీకారం చేసి సంబంధిత పత్రాన్ని కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పేరేరి ఈశ్వర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు హాజరై సుబ్బయ్యను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బోయ/వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు తోళ్ళ మంజునాథ్, బోయ మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హిమాలయాలకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



మనగళం, కర్నూలు సిటీ : రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తండ్రి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి తన 71 వ పుట్టినరోజు సందర్భంగా హిమాలయాలకు వెళ్లారు. ఈ మేరకు శుక్రవారం అక్కడ ధ్యానం చేస్తున్న ఫొటో ను అభిమానులు వైరల్ చేశారు. మంచు పర్వత శ్రేణులు, అందమైన ప్రకృతి సోయగాల మధ్య ఆశ్రమంలో ధ్యానం చేస్తూ ప్రశాంతంగా గడిపారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి మనిషి రోజు కొంత సమయం ధ్యానం, యోగకు కేటాయించడం మంచిదని బైరెడ్డి సూచించారు.

# వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలి




మనగళం, కర్నూలు సిటీ : అర్హతలు కలిగిన వీఆర్ఏ లకు వీఆర్వో, అటెండర్,నైట్ వాచ్మెన్, రికార్డు అసిస్టెంట్,డ్రైవరు తదితర ఖాళీ పోస్టులలో ప్రమోషన్లు కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం, ప్యాపిలి మండల అధ్యక్ష, కార్యదర్శులు పి. రామాంజనేయులు, ఎస్.ఏ.చిన్న రెహమాన్ ,గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సీఐటీయూ) అధ్యక్ష, కార్యదర్శులు టి. ఓబులేసు, టి. రామానాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ యూనియన్ అధ్యక్షులు ఓబులేష్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భారతికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిబంధనలకు విరుద్ధంగా అదనపు పని భారం మోపుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. బలవంతంగా నైట్ డ్యూటీలు చేయిస్తున్నారని,రీ సర్వేల పేరిట వీఆర్ఏల శ్రమను దోచుకుంటూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కనీసం టీఏ,డీఏ కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 9 సంవత్సరాల నుండి జీతాలు పెరగక వీఆర్ఏలు అవస్థలు పడుతున్నారని, ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న విధంగా పే స్కేల్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పే స్కేలు అమలు చేయాలని,నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏ యూనియన్ నాయకులు నబిరసూల్, మల్లికార్జున, కంబగిరి స్వామి, మద్దయ్య, మహేంద్ర, రామగోవిందు, హసన్, ఇలియాజ్, జాఫర్, సుంకమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలో అక్టోబర్ 2న జరగనున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన సంకల్‌బాగ్ వద్ద ఉన్న దుర్గా ఘాట్‌ను పరిశీలించారు. అక్కడ వెంటనే పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఘాట్ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, ఘాట్ వైపు వచ్చే రహదారులపై ఉన్న విద్యుత్ దీపాలను మరమ్మత్తు చేసి వెలుగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డీఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





మనగళం, కర్నూలు సిటీ : ధర్మమార్గాన నడిచే వారికి దైవం తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, దైవము, ధర్మము వేరుకాదని, ధర్మాన్ని ఆచరించడమే దైవాన్ని ఆశ్రయించినట్లు అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, సాయిబాబాపేటలోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ముగింపు సందర్భంగా గోపూజ చేశారు. అదేవిధంగా కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు లక్ష్మణ స్వామి, శేషస్వామి ఆధ్వర్యంలో మహిళలతో సామూహికంగా లక్ష్మీ అష్టోత్తరం, గోమాతకు పూజలు శాస్త్రోక్తంగా నిర్వహింప చేశారు. ముందుగా మూడురోజుల పాటు జి. బలరామాచార్య చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో శ్రీగణేష్ ధార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బైసాని నారాయణ శ్రేష్ఠి, ఎస్.రామిరెడ్డి, అధ్యక్షులు ఈపూరి ఓంకారమయ్య, కార్యదర్శి మాకా రాజశేఖర్, కోశాధికారి చింతా వెంకట శేషయ్య, కమిటీ సభ్యులు సురేష్ గుప్తా, న్యాయవాది సత్యనారాయణ, సాయిరాం విద్యాసంస్థల అధినేత సుధాకర్ రెడ్డి, స్కాలర్స్ పాఠశాల కరస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మి, బండారు శేషయ్య, యం. వెంకటస్వామి, కె. శివకోటయ్య, కె. రామకృష్ణ చారి, ఎస్. రమణ, తితిదే ధర్మ ప్రచారమండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి, పి.రామచంద్రుడు, భజన మండలి అధ్యక్షులు తేజశ్వరి, డోలక్ మాష్టరు శ్రీను, జయరామిరెడ్డి, రమేశ్ రెడ్డి, సువర్ణమ్మ భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ ముందు స్పీడ్ బ్రేక్స్ ఏర్పాటు చేసి-ప్రజల ప్రాణాలు కాపాడాలి:-సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి.శ్రీకాంత్.

మన గళండోన్ ప్రజలు తమ రోగాలను, ప్రాణాలను కాపాడుకొనేందుకు ప్రభుత్వ వైద్యశాలకు రావాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వైద్యశాలకు పోవాల్సివస్తుందని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,మండల కమిటీ సభ్యులు ఏ.వి.భాస్కర్ రెడ్డి అన్నారు.లి లిశుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల ముందు ఉన్న ప్రధాన రహదారిలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి వైద్యశాలకు వచ్చే ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వ వైద్యశాల సూపర్ డెంట్ డాక్టర్ హనీఫ్ గారికి వినతిపత్రం అందజేశారులిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల పడకల స్థాయి పెరిగి గత ప్రభుత్వంలో వంద పడకల నూతన ప్రభుత్వ వైద్యశాల నిర్మించి సేవలందించడం జరుగుతుంది. ఈ ప్రభుత్వ వైద్యశాలకు ప్రతిరోజు వందల మంది పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక వ్యాధులు నయం చేసుకోవడానికి వస్తుంటారని అంతేకాక గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రసవాల కోసం వైద్య పరీక్షల కోసం రోజు ప్రభుత్వ వైద్యశాలకు వస్తూ వెళ్తూ ఉంటారన్నారు కానీ ప్రభుత్వ వైద్యశాలకు ముందు ప్రధాన రహదారి ఉండటంతో వాహన రాకపోకలు అధికంగా అతివేగంతో రావడంతో వైద్యశాలకు వచ్చే ప్రజలు రోజు వైద్యశాల ముందు వాహన ప్రమాదాలకు గురవుతుండడంతో ప్రజలు ప్రభుత్వ వైద్యశాలకు రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకునే పరిస్థితి ఉండడంతో భయభ్రాంతులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వ వైద్యశాలకు కూతంటూ దూరంలోనే జాతీయ ప్రధాన రహదారి కూడా ఉండటంతో అనునిత్యం ప్రమాదాలకు




గురయ్యే బాధితులు ప్రధమ చికిత్సల కోసం వైద్యశాలకు వస్తున్న సందర్భాలలో కూడా ప్రభుత్వ వైద్యశాల ముఖద్వారం చేరుకోవాలంటే యమపాచకం దాటినట్లుగా ప్రజలు భావిస్తున్నారని వారన్నారు తక్షణమే ఇప్పటికైనా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రమాదాలు నివారించేందుకు ప్రభుత్వ వైద్యశాల ముందు ఉన్న రహదారికి ఇరువైపులా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నరసింహులు, మా భాష,హుస్సేన్, వెంకటేశ్వర్లు,రసూల్ పాల్గొన్నారు.

# నేడు ఉచితంగా ఆరు వేల మొక్కల పంపిణీ

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- అన్ని సచివాలయాల్లో 9 రకాల మొక్కలు

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో కీలక ఘట్టానికి సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి ప్రేమికులకు ఉచితంగా 6 వేల మొక్కలు అందిస్తున్నామని, పచ్చ సుంకేసుల / పెల్టోఫోరమ్, గుల్మోహర్ / ఎర్ర సుంకేసుల, కొండ తంగేడు, గంగరావి, సీతాఫలం, తపస్సి, కానుగ, జామ, వేప వంటి తొమ్మిది రకాల మొక్కలను అన్ని సచివాలయాల్లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. “స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం లో భాగంగా, “హరిత ఆంధ్ర” పేరుతో శనివారం కర్నూలులోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక సచివాలయంలో మొక్కలు పొందవచ్చని, ఒకవేళ అక్కడ మొక్కలు అయిపోతే అశోక్ నగర్ పంప్ హౌస్ లేదా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ ఇళ్ళు, బాల్కనీలు, హాస్టళ్ల వంటి భవనాలపై మిద్దె తోటలు పెంచితే నగరపాలక సంస్థ తరఫున బహుమతులు అందజేస్తామని, ఆసక్తి కలిగిన వారు స్థానిక సచివాలయంలో శానిటేషన్ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు.

# కారుణ్య నియామక పత్రం అందజేత



మనగళం, కర్నూలు క్రైం : ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఒక హెూంగార్డు కుటుంబానికి జిల్లా పోలీసుశాఖ అండగా నిలిచింది. విధి నిర్వహణలో ఉంటూ హెూంగార్డు దాసరి మునిస్వామి (హెచ్ జి. నెం 38) అనారోగ్యంతో మార్చి 25 వ తేదిన మృతి చెందాడు. మృతుడి కుమారుడు దాసరి పెద్ద స్వామికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కారుణ్య నియామకం కింద హెూంగార్డు ఉద్యోగం కల్పిస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు హెూంగార్డు నియామకం పత్రాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని హెూంగార్డు కమాండెంట్ ఆఫీసులో సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్ మృతుడి కుమారుడుకి అందజేశారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ భాస్కర్ రావు, హెూంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ఐ జావేద్, జూనియర్ అసిస్టెంట్ కె. మాధవి రాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయ సేవలపై పోటీలు



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, అధ్యక్షులు జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బీ లీల వెంకట శేషాద్రి కర్నూలు, నంద్యాల జిల్లాలలో చట్టం దృష్టిలో అందరికీ న్యాయ సహాయము అనే థీమ్ పై పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) “ చట్టం దృష్టిలో అందరికీ న్యాయ సహాయము “ అనే ఏకీకృత థీమ్‌తో నేషనల్ ఫొటోగ్రఫీ అండ్ ఆర్ట్ షోకేస్‌ను ప్రారంభించింది. పౌరుల నుంచి విద్యార్థుల వరకు న్యాయ వాదులు, ప్యానెల్ న్యాయ వాదులు, ప్యారా లీగల్ వాలెంటీర్ లు ఈ అంశంపై ఫొటోగ్రఫీ, పెయింటింగ్, స్కెచ్, వీడియోలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 3 వ తేదీలో గా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కర్నూలుకు నామినేషన్ లను పంపుకోవాల్సిందిగా తెలిపారు.

# రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం



మనగళం, కర్నూలు సిటీ: ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందజేయడమే ప్రధాన లక్ష్యమని ఆసుపత్రి అడిషనల్ డీఎం ఈ అండ్ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు తెలిపారు. కర్నూలు వైద్య కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం విభాగాధిపతుల సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, అత్యవసర విభాగం పనితీరు, సిబ్బంది హాజరు, ఆసుపత్రి పరిశుభ్రత, పరికరాల వినియోగం, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు తదతర అంశాలపై విస్తృతంగా చర్చించారు. విభాగాధిపలు తమ విభాగంలోని పనితీరు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలపై వివరించారు. ఆసుపత్రులపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మన బాధ్యత అన్నారు. రోగులకు సమయానికి మెరుగైన చికిత్స అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశముందని, ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. అవసరమైన ఔషధాలు, పడకలు, పరీక్షా పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డీఎం ఈ అండ్ ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ, ఆసుపత్రి ఇన్చార్జి సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, సర్జరీ, మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, అనస్థీషియా, రేడియాలజీ, తదితర అన్ని విభాగాల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలి

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మనగళం, కర్నూలు క్రైం : డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ల... తాము పోలీసులమని, సీబీఐ అధికారులమని, ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. మీ మీద కేసు నమోదైందని... గంజాయి... డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని... మీరు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని... మీ పేరు మీద కోరియర్ వచ్చిందని.... అందులో డ్రగ్స్ ఉన్నాయని వివిధ రకాలుగా సైబర్ మోసగాళ్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మోసాలు చేస్తున్నారన్నారు. సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన చాలా మంది పోలీసును ఆశ్రయిస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీసులు ఎప్పుడూ వీడియో, ఆడియో కాల్స్ చేయరన్న విషయం గ్రహించాలన్నారు. ఎవరికీ కూడా వీడియో కాల్ ద్వారా అరెస్టు గురించి సమాచారం చెప్పడం పోలీసుల పని కాదన్నారు. అసలైన అధికారులు బ్యాంక్ ఖాతా / ఆధార్ / ఓటీపీ అడగరన్నారు. సైబర్ కేటుగాళ్లు మాటలతో మభ్యపెడుతారని, కేసులో సహాయం చేస్తామని, నమ్మించి, తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కోరుతారన్నారు. తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా ఉండాలని, తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలు సేకరించి, తమ యొక్క బ్యాంకు ఖాతాలలో ఉన్న డబ్బును కాజేస్తారన్నారు.

మోసపోయిన ఆదోని పట్టణ వాసి: కర్నూలు జిల్లా, ఆదోని పట్టణానికి చెందిన ఒక వ్యక్తి కి వీడియో కాల్ వచ్చింది. అతనికి కాల్ చేసిన ఒక వ్యక్తి తాను సీబీఐ అధికారిగా పరిచయం చేసుకున్నారు. మీ పేరు మీద డ్రగ్స్ కేసు నమోదైందని, భయభ్రాంతులకు గురిచేసి, కేసు పరిష్కారం కోసం వెంటనే బ్యాంకు ఖాతాలోకి రూ. 1 లక్ష 25 వేలు జమ చేయాలని తెలిపాడు. ఆ మాటలు నమ్మి డబ్బులు పంపి మోసపోయాడు. అదేవిధంగా కర్నూలు పట్టణానికి చెందిన గృహిణి కి ఓ వ్యక్తి నుంచి కాల్ వచ్చింది. అతను పోలీసు అధికారి అని చెప్పి, మీ పేరు మీద బ్యాంక్ అకౌంట్ మిస్‌యూజ్ అయిందని ఆరోపించాడు. ఆమెకు ఓ లింక్ పంపి, అందులో ఆధార్, బ్యాంక్ డీటెయిల్స్, ఓటీపీ ఇవ్వాలని చెప్పాడు. భయంతో ఆమె అన్ని వివరాలు ఇచ్చేసింది. కొన్ని నిమిషాల్లోనే ఆమె బ్యాంక్ ఖాతా నుండి రూ. 78 వేలు ఖాళీ అయ్యింది. బాధితురాలు పోలీసును ఆశ్రయించారని ఎస్పీ తెలిపారు. ఎవరైనా తెలియని వ్యక్తులు కాల్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తే అటువంటి ఫోన్ నెంబర్లను బ్లాక్ చేసి ఆ సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్ లోగాని లేదా సైబర్ ల్యాబ్ పోలీసులకు గాని సమాచారం అందించాలన్నారు. ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే ఒక గంటలోపే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్లో రిపోర్టు చేయాలన్నారు. సైబర్ నేరం జరిగిన గంటలోపే ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మునంతా తిరిగి రికవరీ చేసి ఇప్పించేందుకు పోలీసులకు అవకాశం ఉంటుందని, గంటలోపే అప్రమత్తతే కీలకమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజలకు సూచించారు.

# ఎల్ఆర్‌యస్ మేళాలకు విశేష స్పందన




మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలో అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్.ఆర్.ఎస్.) పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన మేళాకు విశేష స్పందన లభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య కూడలి, వై జంక్షన్, గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ మేళాలో భారీ సంఖ్యలో పౌరులు, దరఖాస్తుదారులు హాజరయ్యారని పేర్కొన్నారు. మేళాల్లో పాల్గొన్నవారు తమ సందేహాలను నేరుగా అధికారులతో చర్చించి నివృత్తి చేసుకున్నారని, ప్రజలకు దరఖాస్తు అర్హతలు, ప్రోత్సాహకాలు, ప్రయోజనాలు, నష్టాలు, అవసరమైన పత్రాలు, రుసుములు, క్రమబద్ధీకరణకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేశామన్నారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణపై ఉన్న అనుమానాలు, సమస్యలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వడం జరిగిందని, ప్రజల నుండి 20 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. పౌరుల సహకారంతో కర్నూలు నగరాన్ని శ్రద్ధగా, క్రమబద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిసి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 22న జిల్లా వ్యాప్తంగా ధర్నా



మనగళం, కర్నూలు సిటీ : లేబర్ కోర్స్ రద్దు చేయాలని జిల్లా వ్యాప్తంగా 22వ తేదీన జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న ధర్నాలను విజయవతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పీఎన్ రాధాకృష్ణ, ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం విజయ్, న్యూ సిటీ కార్యదర్శి నర్సింహులు, ఏఐటీ యూసీ నగర ఉప ప్రధాన కార్య దర్శి టి రామాంజనేయులు పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు శుక్రవారం నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన కార్మిక సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కు ల కాలరాసేందుకు తీసుకువచ్చి నటువంటి లేబర్ కోడ్స్ రద్దయేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు దొడ్డిదారిలో లేబర్ కోడలు అమలు చేస్తూ 8 గంటల పని విధానాన్ని 10 గంటలు మార్చేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు నల్లన, కృష్ణ, బాబూలా ల్, పులగం మద్దిలేటి, పురుషోత్తం, మాణిక్యం, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హౌస్ అరెస్టు

- నంద్యాలకు వెళ్లకుండా నిర్భంధం
- బైరెడ్డిని పరామర్శించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని
- పోలీసుల తీరుపై ఆగ్రహించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్రం లోని మెడికల్ కళాశాల లను ప్రైవేట్ పరం చేస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రారం చేపట్టిన నంద్యాల మెడికల్ కాలేజీ సందర్శనను పోలీసులు అడ్డుకున్నారు. నంద్యాల వెళ్తున్నవైసీపీ యువజన, విద్యార్థి విభాగం నాయకులను అరెస్టు చేశారు. వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. కర్నూలులోని తన నివాసం నుంచి బయటకు రాకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ మేరకు బైరెడ్డిని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పరామర్శించారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులకు నిరసన చేపట్ట స్వేచ్ఛ కూడా లేదా... ఇదెక్కడి న్యాయం అంటూ కాటసాని పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కూటమి నేతలు చెప్పేదొకటి... చేసేది మరొకటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల ను ప్రైవేటు పరం చేయం అంటున్న కూటమి పెద్దలు.... టెండర్లు ఎందుకు పిలిచారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

విదేశాల్లో హిందూ, ముస్లింల ఐక్యత
పాలకులకు ఒక పాఠం!

అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాలలో సాగే జాత్యహంకార శక్తుల ఆందోళనలు మన దేశ హిందువులకు ఓ గుణపాఠం. విదేశాల్లో వలస జీవుల పట్ల నిరసన ఆందోళనల పరిణామాల నేపథ్యంలో న్యూయార్క్‌లో హిందూ ముస్లిం ఐక్యత న్యూఢిల్లీకి ఆదర్శం. లండన్‌లో భుజం కలిపిన హిందూ, ముస్లిం, సిక్కు ఐక్యత భారత్‌కి ఆదర్శం. ఈ ఐక్యత మన పాలకులకు సరికొత్త గుణపాఠం కావాలి.. ఈ అంశం ఆధారం చేసుకొని మత సమైక్యతకై ప్రత్యేకంగా కృషి చేద్దాం. కొందరు లోతైన అవగాహనతో శాస్త్రీయ విశ్లేషణలు చేస్తున్నారు. వారు చాలా అభినందనీయ కృషిని సాగిస్తున్నారు. ఈ దేశ మట్టిలో పుట్టి, ఈ మట్టిలో పెరిగి, మట్టిలో కలిసిపోయే మనుషులు కొన్ని శతాబ్దాల క్రితం ముస్లిం మతంలో చేరి అనుసరిస్తున్నారు. అనేక శతాబ్దాల తర్వాత ఆధునిక యుగంలో ముస్లింలపై కక్ష గట్టి 'గో టూ పాకిస్తాన్ లేదా కబరిస్తాన్' అనే దుస్థితిని హిందుత్వ సంస్థలు కల్పిస్తున్నాయి. అది ప్రైవేటు మతతత్వ సంస్థల పని అనుకుంటే రిపబ్లిక్ రాజ్యాంగాన్ని పరిరక్షణ చేసే బాధ్యత గల మోడీ ప్రభుత్వం కూడా చేసేది అంత కంటే భిన్నంగా ఏమి లేదు. ముస్లిం మతం పట్ల పక్షపాతంతో ఎన్ఆర్‌సి చట్టం తేవడం ఓ నిదర్శనం. ముస్లింల పట్ల ప్రత్యేకంగా మోడీ సర్కార్ వెలివేత వైఖరి చేపట్టింది. గో బ్యాక్ ఆసియన్స్, గో బ్యాక్ ఆఫ్రికన్స్, గో బ్యాక్ లాటిన్ అమెరికన్స్ ఇవీ స్థానికుల నినాదాలు.. అమెరికా నుంచి బ్రిటన్ వరకు ఎవరూ ఫలానా ముస్లిం మతస్తులు, ఫలానా హిందూ మతస్తులు, ఫలానా సిక్కు లేదా బౌద్ధ మతస్తులు 'గో బ్యాక్' అనడం లేదు. అదే సమయంలో అమెరికా, బ్రిటన్‌లలో మరో కొత్త పరిణామం కూడా జరుగుతోంది. వలస జీవులు కూడా క్రమంగా ఏకమై 'మీ దేశ ఆర్థిక వ్యవస్థల వృద్ధిలో మా శ్రమశక్తి పాత్ర కూడా వుంది, మమ్మల్ని ఎలా గో బ్యాక్ అంటారని ప్రశ్నిస్తూ రోడ్డెక్కుతున్నారు'. చాలా విచిత్ర విషయం ఏమంటే, లండన్ కౌంటర్ ర్యాలీలో హిందువులు, ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు భుజం కలిపి ప్లకార్డులు ధరించి పాల్గొనడం! అక్కడ మత సామరస్యం, సమైక్యత వెల్లివిరియడం విశేషాల్లో కెల్లా విశేషం! ఉదాహరణకు యూకేలో ఇరవై లక్షల మంది ఇండియన్ ఇమ్మిగ్రెంట్స్, పదిహేను లక్షల మంది పాకి స్తాన్ ఇమ్మి గ్రెంట్స్ భుజం కలిపి తమ భద్రత కోసం ఐక్యం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మరో చేదు నిజం కూడా చెప్పాల్సిన సందర్భమిది. పొట్టచేత పట్టుకొని వెళ్లిన శ్రమజీవులకు ఏ విదేశంలోనైనా కష్టాలు తప్పదు. గల్ఫ్ దేశాలు కూడా అతీతం కాదు. కా నీ యూఎస్, కెనడా, యూకే, ఐర్లాండ్, ఆస్ట్రేలియా వంటి చోట్ల నేటివ్స్‌ని రెచ్చగొట్టి 'వలస జీవులు గో బ్యాక్' ప్రదర్శనలను చేపట్టే జాత్యహంకార సంస్థలు గల్ఫ్ దేశాల్లో లేకపోవడం గమనార్హం! అవన్నీ ముస్లిం దేశాలే! ఆ గల్ఫ్ వెళ్లిన భారతదేశ హిందువులకు స్థానిక ముస్లిం సంస్థల నుండి ఇలాంటి దుస్థితి ఎదురు కాలేదు. మన దేశ హిందువులకు తాజా పరిణామాలు నేర్పే పాఠం ఒకటే! అదే మత సామరస్య త, సమైక్యత అవసరం అనేది. మత భావోద్వేగాలు ఆయా మతావలంబీకుల మనస్సులను ఆవహించిన నిర్దిష్ట సమయాల్లో మత సామర స్యం, సమైక్యతల గూర్చి నూరు బోధనలు చేసినా, వేల ప్ర సంగాలు చేసినా మెదళ్లకు ఎక్కవు. కానీ తమ జీవనాధారాన్ని మత, ప్రాంత, జాతిపర విద్వేషాలు దెబ్బతీసే నిర్దిష్ట సమయాలలో అర్థం చేసుకుంటారు. కీడులో మేలులా నేడు అట్టి సువర్ణావకాశాన్ని చరిత్ర అందించింది. ఈ క్యాచింగ్ పాయింట్‌ని ఆధారం చేసుకొని మన దేశ హిందూమత సోదరీ, సోదరుల మనస్సుల్లో ఓపికగా మత సమైక్యత స్ఫూర్తి నింపి మేల్కొలిపే అవకాశం లభించింది. ఇది లౌకిక, వామపక్ష, విప్లవ, ప్రజాతంత్ర సంస్థలు, శక్తుల బాధ్యత! అవి తమ బాధ్యత నిర్వహిస్తాయని ఆశిద్దాం. అమెరికా, గ్రేట్ బ్రిటన్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్ వంటి అతి పెద్ద, చిన్న దేశాల్లోనూ భారతీయులపై దాడి చేసి హత్య చేయడం, కత్తులతో నరకడం, ఆన్ లైన్ రేసిజంలో కూడా భారతీయులను టార్గెట్ చేయడం వంటి ఘటనలు వరుసగా జరుగుతుండాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఈ ఘటనలు కేవలం వ్యక్తిగత దాడులు కాదు, విస్తృతమైన రేసిజం, ఆర్థిక ఒత్తిడి, రాజకీయ వాతావరణం వల్ల జరుగుతున్నాయి. పాశ్చాత్య దేశాల్లో భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో, స్థానికుల్లో 'జాబ్స్ దొంగలు' అనే భావన పెరిగింది. పాశ్చాత్య దేశాల్లో ఉద్యోగాలు తగ్గుతున్నాయి, ఇన్‌ఫ్లేషన్ పెరిగింది. భారతీయులు ఐటీ, హెల్త్‌కేర్ రంగాల్లో డామినేట్ చేస్తున్నారు కాబట్టి, అక్కడి స్థానికులు మనల్ని అలా భావిస్తున్నారు. ఈ శత్రుత్వం ప్రభావాలు భయంకరం. భారతీయ విద్యార్థులు, వర్కర్లు భయపడుతున్నారు. 2025లో అమెరి కా, కెనడాలో మనపై దాడులు గత 4 ఏండ్లతో పోలిస్తే ఎక్కువగా నమోదయ్యాయి. యూరప్‌లో ఫార్-రైట్ పార్టీలు శక్తివంతమవుతున్నాయి. ఇవి బలపడే కొద్దీ స్థానికులకు, వలస వచ్చిన వారికి మధ్య ఘర్షణ మరింతగా పెరిగే ప్రభావం ఉంది. వలసపోయిన వారిలో ఐక్యతా బంధాలు పెరగడం ఉమ్మడిగా నిరసనలకు చేపట్టడమే ఈ సమస్యకు పరిష్కారమవుతుంది.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అవుకు విద్యార్థులు..




మన గళం అవుకు : నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి డిబేట్ పోటీలలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అవుకు ఆదర్శ పాఠశాలలోని పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న మేఘన ,హరి, స్పందన ఎంపికైనట్లు కళాశాల ప్రధాన ఉపాధ్యాయురాలు హేమియా శుక్రవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ జిల్లాస్థాయి వ్యాస రచన పోటీలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న సుజోష్నవి, ఇందు ,లక్ష్మి రాణి విద్యార్థులు రెండవ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఈ విజయానికి కారణమైన ఆంగ్ల ఉపాధ్యాయులు విశ్వనాథ్, సురేష్ , వలి ని ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.

## బాలాజీ ట్రావెల్ బస్సుకు భారీ జరిమానా విధించిన ఆర్టీవో క్రాంతి కుమార్

మన గళండోన్ ఈరోజు శుక్రవారం ఉదయం 8.00 గంటలకు సాధారణ తనిఖీల్లో భాగంగా అమకతాడు టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగినది. తమిళనాడు సేలం నుండి హైదరాబాద్ వెళుతున్న బాలాజీ క్యాబ్స్ ట్రావెల్స్ కు సంబంధించిన బస్సు ని తనిఖీ చేయగా రోడ్ టాక్స్ కట్టలేదు అని గుర్తించి నాలుగు లక్షల నలభై మూడు వేల రూపాయలు ?4,43,000/- జరిమానా విధించి డోన్ ఆర్టీవో ఆఫీస్ కు తరలించడం జరిగినది. అని ఆర్టీవో క్రాంతి కుమార్ మీడియాకు తెలిపారు.



## అర్హతలు కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలి పే స్కేలు అమలు చేయాలి :- సిఐటియు డిమాండు

మన గళం ప్యాపిలి అర్హతలు కలిగిన వీఆర్ఏ లకు వీఆర్వో,అటెండర్,నైట్ వాచ్మెన్,రికార్డు అసిస్టెంట్,డ్రైవరు తదితర ఖాళీ పోస్టులలో ప్రమోషన్లు కల్పించాలని,పే స్కేలు అమలు చేయాలని,నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,ప్యాపిలి మండల అధ్యక్ష,కార్యదర్శులు పి.రామాంజనేయులు,ఎస్.ఏ.చిన్న రెహమాన్,గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (%జ×ుఖ%) అధ్యక్ష,కార్యదర్శులు టి.ఓబులేసు,టి.రామానాయుడు డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ యూనియన్ అధ్యక్షులు ఓబులేష్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ భారతి గారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.అనంతరం టి .శివరాం,%ూ.ూ%. చిన్న రహిమాన్ వారు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిబంధనలకు విరుద్ధంగా అదనపు పని భారం మోపుతున్నదని బలవంతంగా నైట్ డ్యూటీలు చేయిస్తున్నారని, రీ సర్వేల పేరిట వీఆర్ఏల శ్రమను దోచుకుంటూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం టిఏ,డిఏ లు కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వీఆర్ఏల విధి విధానాలకు తిలోదకాలు ఇచ్చి అదనపు పని భారం మోపడం చట్ట విరుద్ధమని కనుక వెంటనే అదనపు పని భారం నుండి వీఆర్ఏలకు విముక్తి కల్పించాలని వారు అన్నారు.దాదాపు 9 సంవత్సరాల నుండి జీతాలు పెరగక వీఆర్ఏలు అవస్థలు పడుతున్నారని ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న విధంగా పే స్కేల్ వేతనాలు చెల్లించాలని అధికారంలోకి వస్తే వేతనాలు పెంచి వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి హామీని నిలబెట్టుకోవాలని వీఆర్ఏలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ యూనియన్ నాయకులు నబిరసూల్, ఎమల్లికార్జున, కంబగిరి స్వామి, మద్దయ్య, మహేంద్ర, రామగోవిందు, హసన్, ఇలియాజ్, జాఫర్, సుంకమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.







## ఉడుములపాడుసచివాలయాన్ని సందర్శించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్



మన గళం డోన్ మండలం లోని ఉడుములపాడు గ్రామంలో ఈరోజు శుక్రవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ సచివాలయాన్ని సందర్శించారు. వారు మాట్లాడుతూ వాహన మిత్ర దరఖాస్తుల స్వీకరణ నేటితో ముగుస్తుండడంతో ఏమైనా సమస్యలు వస్తున్నాయని పరిశీలించి తగు సూచనలు సలహాలు సచివాలయ సిబ్బందికి తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలలను తనిఖీలు చేసిన డీఈఓ

మనగళం, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూర్ పట్టణంలోని రవీంద్ర భారతి, ముబారక్, శ్రీరామ తదితర ప్రైవేటు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) శ్యాముల్ పాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఇఓ మాట్లాడుతూ మొన్న కర్నూల్ లో కీర్తి స్కూల్లో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. అదనపు తరగతి గదులకు పర్మిషన్ తీసుకోవాలని, అలాగే సౌండ్ పొల్యూషన్ సర్టిఫికెట్ ఫైర్ సర్టిఫికెట్, మున్సిపల్ అనుమతులు కచ్చితంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులకు, వ్యాన్లకు, టాటా ఏసీలు, ఆటోలకు, ఆర్టిఏ డిపార్ట్మెంట్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పట్టణంలోనే నవోదయ గురుకుల సైనిక్ కోచింగ్ సెంటర్లను డీఈఓ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు గురించి విచారించారు. కోచింగ్ సెంటర్ల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఉదయ్, శేఖర్, ఖాజా, కృష్ణ, రఘు, ఆఫ్రిది, విద్యార్థి సంఘాల నాయకులు ఆర్యన్, చందు, ప్రేమ్ కుమార్, వీరేష్, ప్రసాద్, మెహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త చెప్పిన కేంద్రం

మన గళం : దేశంలోని కోట్లాది పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఖాతాదారులు తమ పాస్‌బుక్ వివరాలను మరింత సులభంగా తెలుసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు పాస్‌బుక్ లైట్ అనే పేరుతో ఈపీఎఫ్ ఒక కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ కొత్త విధానాన్ని కేంద్ర కార్మిక శాఖామంత్రి మాన్సుక్ మాండవీయ ప్రకటించారు. ఇంతకాలం పీఎఫ్ సభ్యులు తమ పాస్‌బుక్ వివరాలను తెలుసుకోవాలంటే మెంబర్ పోర్టల్లో లాగిన్ అయి, అక్కడి నుంచి ప్రత్యేకంగా పాస్‌బుక్ పోర్టల్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈ ప్రక్రియను సులభతరం చేస్తూ, ఇప్పుడు మెంబర్ పోర్టల్లోనే నేరుగా పాస్‌బుక్ లైట్ ద్వారా తమ కంట్రిబ్యూషన్లు, విత్ డ్రాయల్స్, బ్యాలెన్స్ వంటి ముఖ్యమైన వివరాలను తెలుసుకోవచ్చు. అయితే, గ్రాఫికల్ డిస్‌ప్లేతో కూడిన పూర్తిస్థాయి పాస్‌బుక్ కోసం పాత పోర్టల్ కూడా ఉంటుందని అధికారులు తెలిపారు.

## నిస్సాన్ మాగ్నైట్‌కు రీకాల్

మనగళం, నిస్సాన్ కంపెనీ అక్టోబర్ 2024లో మాగ్నైట్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను విడుదల చేసింది. దీంతో సంస్థ లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ సెటప్‌తో భారతదేశంలో తయారు చేసిన మాగ్నైట్‌ను సౌదీ అరేబియాకు ఎగుమతి చేయడం ప్రారంభించింది. అదే సమయంలో దేశీయ విఫణిలో విక్రయించడానికి కూడా ఉత్పత్తి చేస్తోంది. కాగా ఇప్పుడు సౌదీ అరేబియా మార్కెట్లో విక్రయించిన నిస్సాన్ మాగ్నైట్ కోసం బ్రాండ్ రీకాల్ జారీ చేసింది. బ్రేక్ పైపు, హీట్ షీల్డ్ మధ్య తగినంత ఖాళీ లేకపోవడం వల్ల కలిగే భద్రతా సమస్యను నిస్సాన్ గుర్తించింది. ఇది బ్రేక్ పెడల్ పనితీరును దెబ్బతీస్తుందని.. ప్రమాదానికి కారణమవుతుందని కంపెనీ వెల్లడించింది. బ్రేక్ ఫ్లూయిడ్ లీకేజీకి కూడా దారితీస్తుందని కూడా సంస్థ పేర్కొంది. ఇప్పుడు ఈ సమస్యను పరిష్కరించడానికి నిస్సాన్ రీకాల్ జారీచేసింది. ఈ రీకాల్ నిర్ణయం సౌదీ అరేబియాలోని మొత్తం 1,552 యూనిట్ల మాగ్నైట్ ను ప్రభావితం చేయబోతోంది. అయితే నిస్సాన్ మోటార్ ఇండియా భారతదేశానికి సంబంధించిన మోడళ్లకు ఎటువంటి రీకాల్ జారీ చేయలేదు. భారతదేశం, సౌదీ అరేబియాలో విక్రయించే నిస్సాన్ మాగ్నైట్ మోడల్‌లు ఒకే విధమైన స్పెసిఫికేషన్‌లను పంచుకుంటాయి. తేడా ఏమిటంటే ఇండియాలో రైట్ హ్యాండ్ డ్రైవ్ కాన్ఫిగరేషన్ అయితే.. సౌదీ అరేబియాలో లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్.

# మాతా,శిశు మరణాలను జీరో స్థాయికి తీసుకురండి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మనగళం, నంద్యాల: జిల్లాలో మాతా-శిశు మరణాలను గణనీయంగా తగ్గించి జీరో స్థాయికి తీసుకురావాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మొదటి త్రైమాసికంలో జరిగిన మాతా-శిశు మరణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా-శిశు మరణాలకు సంబంధించి....ఏ ఒక్క మరణం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవానికి హామీ ఇవ్వడం, శిశువుల ఆరోగ్య రక్షణ కల్పించడం ఆరోగ్య, శిశు సంక్షేమ శాఖలు అత్యంత ప్రాధాన్యతగా భావించి వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ మాసం వరకు ఒక మాతృ మరణం, మూడు శిశు మరణాలు జరగడం అత్యంత విచారకరమన్నారు. కేసు మానిటరింగ్ ప్రాపర్‌గా లేకపోవడం, కుటుంబ సభ్యులకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించకపోవడం వలననే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో చూడాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఒక మాతృ మరణం సంభవించి తల్లి లేని పిల్లను చేశామంటే అది ఎంత బాధాకరమో ఒక్కసారి ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చెంచు గూడెంలలో ఆరోగ్య కార్యకలాపాలలో ప్రగతి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి అంశంలో ఐవీఆర్ఎస్, వాట్సాప్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తోందని... వాటి ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తోందన్న విషయాన్ని గుర్తించి ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాతృ, శిశు మరణాల వారీగా కలెక్టర్ సమీక్షిస్తూ గర్భధారణ ప్రారంభం నుండి డెలివరీ వరకు ప్రతీ దశలో అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్ల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గర్భిణీలకు రెగ్యులర్‌గా ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహార ప్యాకేజీలు తప్పనిసరిగా అందించాలని చెప్పారు. రక్తహీనత సమస్యను నివారించడమే కాకుండా గర్భిణీల రక్తపోటు, బరువు, ఆరోగ్య స్థితిని నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. వచ్చే త్రైమాసికంలోఏ ఒక్క మరణం లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో డా. వెంకటరమణ, స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, డీసీహెచ్ఎస్ ఓ. లలిత, డీఐఓ సుదర్శన్ రావు, సంబంధిత మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రివర్యులకు ఆహ్వానం

మనగళం శ్రీశైలం : శ్రీశైల మహాక్షేత్రంలో సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఈ రోజు (18.09.2025) గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీనారా చంద్రబాబునాయుడు గారికి ఆహ్వానపత్రికను అందజేసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ గౌరవ మంత్రివర్యులు శ్రీ ఎన్.ఎం.డి ఫరూక్, శ్రీశైలం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీబుడ్డారాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమీషనర్ శ్రీ కె. రామచంద్రమోహన్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు ముఖ్యమంత్రి గారి కలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులకు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపికను (చిత్రపటాన్ని) అందజేయడం జరిగింది. అలాగే ఈ రోజు (18.09.2025) దేవదాయశాఖ గౌరవ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారికి ఆహ్వానపత్రికను అందజేసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీశైలం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీబుడ్డారాజశేఖరరెడ్డి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు ముఖ్యమంత్రి గారినికలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపికను (చిత్రపటాన్ని) అందజేయడం జరిగింది.



# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు





మనగళం శ్రీశైలం : ఈ రోజు (19.09.2025) త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 31 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.

చెల్లింపు చేయవచ్చు.

నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 8333901351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.

# పట్టు పరిశ్రమ శాఖ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



మనగళం, నంద్యాల: నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్‌లో ఉన్న పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఉదయం పరిశీలించారు. జిల్లా నూతనంగా ఏర్పడిన నేపథ్యంలో కొంతమంది అధికారులకు ప్రత్యేక కార్యాలయ భవనాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన కలెక్టర్, మౌలిక వసతుల ఏర్పాటు నిమిత్తం సర్దుబాటు అవకాశాలను పరిశీలించారు. పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ భవనంలో మొత్తం 12 గదులు ఉండటంతో, ఇతర శాఖలకు కేటాయించే అంశాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పట్టు పరిశ్రమ అధికారి నగేష్ భవన వివరాలను కలెక్టర్ కు సమగ్రంగా వివరించారు.

# అగ్రికల్చర్ ఏడీ హఠాన్మరణం

**– సంతాపం తెలిపిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

మనగళం, నంద్యాల : నంద్యాల వ్యవసాయ శాఖ ఏడీ బందారి ఆంజనేయ(58) శుక్రవారం తెల్లవారుజామున హఠాన్మరణం చెందారు. ఏడీ మరణం పట్ల రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అమరావతిలో ఉన్న మంత్రి ఫరూక్ విడుదల చేసిన ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. సౌమ్యుడుగా, వివాదరహితుడిగా, వ్యవసాయ ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఆంజనేయ రెండు నెలల క్రితమే బదిలీపై వచ్చి నంద్యాల డివిజన్ ఏడీగా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంజనేయ మృతి చెందడం ఎంతో బాధాకరమని మంత్రి ఫరూక్ సంతాపం వ్యక్తం చేశారు. ఆంజనేయ కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, ప్రభుత్వ పరంగా ఆంజనేయ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి ఫరూక్ తెలిపారు.

# ప్రముఖులకు ఆహ్వానం





మనగళం శ్రీశైలం : శ్రీశైల మహాక్షేత్రంలో సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఈ రోజు (19.09.2025) సచివాలయములో దేవదాయశాఖ కార్యదర్శి డా. యం.హరిజవహర్లాల్ గారికి ఆహ్వానపత్రికను అందజేసి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు కార్యదర్శి కలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానించారు. జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శికి వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం

## పెట్టుబడులకు విస్తరణకు పరిశ్రమలు వెనుకాడొద్దు

మనగళం : దేశంలో పెట్టుబడులకు, సామర్థ్యాల విస్తరణకు పరిశ్రమలు సంకోచించ కూడదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. పన్నులు, వ్యాపారాన్ని సులభతరం చేయడం, ఎఫ్‌డీఐ వంటి కీలక సంస్కరణలు తీసుకొచ్చిన నేపథ్యంలో పరిశ్రమలకు సందేహాలు ఉండకూడదని సూచించారు. గురువారం ఇండియన్ ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. యువతను తక్షణ, ప్రత్యక్ష ఉపాధికి తగినట్టుగా సిద్ధం చేయడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అన్నీ అందిస్తోంది. దానికనుగుణంగా పరిశ్రమలు కూడా ఫలితాలను ఇవ్వాలి. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ పరిణామాలు, వాణిజ్య సవాళ్లు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. దాన్ని నేను అర్థం చేసుకోగలను. అయితే, దేశంలో ఉత్పత్తిని పెంచడానికి ఇంకా ఎక్కువ పెట్టుబడులు అవసరం. యువత ఉపాధికి సిద్ధంగా ఉన్నారని, వారి నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని, బడ్జెట్‌కు ముందు కాకుండా ఏడాది పొడవునా ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహణ, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి విద్యావేత్తలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు కలిసి పనిచేయవలసిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# వైద్య విద్య 17 కళాశాలను ప్రైవేటీకరణ ఆపాలి-ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి ఏఐఎస్ఎఫ్







మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలో కోడుమూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలో ఉన్న కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం నందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో ఒక్క రూపాయి కూడా జమ కాలేదన్నారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్ లో కంప్లీట్ అయితే సెప్టెంబర్ లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. డిగ్రీలో విద్యార్థులు లేకపోతే ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎవరు వెళ్తారు అని మండిపడ్డారు.. సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులుగా దేశ రాష్ట్ర రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు విద్యాలయాలు ఉపయోగపడుతున్న సందర్భంలో విద్యార్థుల రాజకీయ వైపు వెళ్లకూడదని దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థలో ప్రవేశ కుండా తీసుకువచ్చిన ఉత్తర్వులు దేనికి సంకేతం అని మండిపడ్డారు మీరు విద్యార్థులుగా ఉన్నప్పుడు విద్యార్థులు ఉద్యమంలో పాల్గొనలేదా విద్యార్థులను కలపలేదా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులతో మాట్లాడలేదా విద్యార్థి సంఘాలను కలపలేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం అనే నినాదంతో కార్యాలయం ముట్టడిస్తామని విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏ జిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారని వాటి పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శి వీరేంద్ర, అల్తాఫ్ బాషా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ను ఘనంగా నిర్వహించిన సిపిఐ నాయకులు



మన గళండోన్ పట్టణమునందు షాదీ ఖాన్ ఫంక్షన్ హాల్ నందు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య అధ్యక్షత నిర్వహించారు.

ముందుగా సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య గారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు బేతంచెర్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు బుగ్గన ప్రసన్న లక్ష్మి గారు టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ అనంతపురం సీపీఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి రిటైర్డ్ డిఎస్పి గౌస్ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ మోటరాముడు బొంతరాల సర్పంచ్ క్రిష్ణగిరి మండల కార్యదర్శి రవి మోహన్ బేతంచెర్ల మండల కార్యదర్శి భార్గవ్ ప్యాపిలి మాజీ మండల కార్యదర్శి వెంకటేష్ మహేష్ సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా పి రామచంద్రయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారు ఆగస్టు 22వ తేదీన అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరం దేశంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరంలోటు సురవరం సుధాకర్ రెడ్డి గారు భారతదేశం లో శ్రమ దోపిడి లేని సమాజ తేవాలని పేదల రాజ్యం రావాలని తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు అలుపెరగని పోరాటలు చేసిన ధీరుడు పాలక వర్గాలు అనుసరిస్తున్నారు ప్రజా వ్యతిరేక విధాలను వ్యతిరేకంగా పేద ప్రజల కార్మికుల అన్నగారిన వర్గాల సమస్యల. పరిష్కారం కోసం వారి హక్కుల కోసం జాతీయ స్థాయిలో అనేక పోరాటల చేసిన. గొప్ప పోరాట యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి గారు అప్పటి మహబూబ్ జిల్లా మానవపాడు మండలం కొండ్రాన్ పల్లెలో 25. 3. 1942 లో శ్రీమతి ఈశ్వరమ్మ వెంకట్రామిరెడ్డి దంపతులకు జన్మించారు వారి స్వగ్రామం కంచుపాడు ఆయనకు కర్నూలు జిల్లాలో విడదీయరాని అనుబంధం కలదు ఆయన ప్రాథమిక విద్య ను ఇంటర్మీడియట్ డిగ్రీ కర్నూలు నగరములో చదువుకున్నాడు చదువుకునే సమయంలో వామపక్ష భావ జలానికి ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ నాయకులుగా విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు విద్యార్థులకు ప్రతి పాఠశాలలో బ్లాక్ బోర్డులు చాక్ పీసులు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని పోరాటలు చేసి సాధించిన ఘనత ఆయనదే ఏఐఎస్ఎఫ్ లో కర్నూల్ పట్టణం కార్యదర్శిగా జిల్లా కార్యదర్శిగా పనిచేశారు జాతీయ స్థాయిలో విద్యార్థి యువజన సంఘాలకు. ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశంలో పేదలు కార్మికులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటలకు నాయకత్వం వహించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2000 సంవత్సరంలో జరిగిన చారిత్రక విద్యుత్ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారు కర్నూలు జిల్లాలో పెత్తందార్ల తనానికి వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటలకు అండగా నిలిచారు జిల్లాలో ఆలూరు నియోజకవర్గంలోనే మొలకపల్లి గ్రామంలో 1100 ఎకరాల మిగులు భూములను పేదలకు పంచాలని జరిగిన పోరాటానికి నాయకత్వం వహించి పేద ప్రజలకు భూ పంపిణీ చేసిన చరిత్ర ఆయనకు కలదు 1994లో కర్నూలు జిల్లాలోని డోన్ అసెంబ్లీ స్థానానికి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారిపై పోటీ చేసి గణనీయంగా ఓట్లు సాధించారు ఓట్లలో ఫ్యాక్షన్ ముఠా హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా జిల్లా అభివృద్ధి కోసం పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం కృషి చేశారు జాతీయ రాష్ట్రస్థాయిలో అనేక పోరాటలకు నాయకత్వం వహించిన సురవరం సుధాకర్ రెడ్డి గారు ఆగస్టు 22వ తేదీన రాత్రి పది గంటల 20 నిమిషాలకు తుది శ్వాస విడిచారు ప్రజల గొంతుగా మూగబోయిందని తెలిసి జాతీయ రాష్ట్ర స్థాయి ప్రముఖులు ప్రజలు కార్మికులు దిగ్భ్రాంతి లోనయ్యారు ఇలాంటి గొప్ప నాయకుడు చేసిన పోరాటాలను సేవలను ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయని అడుగు నడవాలని ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం మన వంతుగా కృషి చేయాలని కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి డోన్ ప్రజలంతా కంకణ బద్దలు కావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి నారాయణ పట్టణ సహాయ కార్యదర్శిలు పుల్లయ్య రామ్మోహన్ హుస్సేన్ పీరా చేతివృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ 00 మహిళా సమైక్య మండల అధ్యక్షుకార్యదర్శి అమృత రెడ్డి లక్ష్మీదేవి మాధవి ప్రజాసంఘాల నాయకులు పృథ్వీ కుమార్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఊయల సేవ



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (19.09.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి... పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (19.09.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# నష్టాల్లో స్టాక్ మార్కెట్ అదానీ గ్రూప్ షేర్ల జోరు..!

మనగళం : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గడిచిన సెషన్‌తో పోలిస్తే శుక్రవారం నష్టాల్లో కదలాడుతున్నాయి. గత రెండు రోజులుగా లాభాల్లో ఉన్న మార్కెట్ సూచీలు ఈ రోజు నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ రోజు ఉదయం 9 గంటల 30 నిముషాల సమయానికి నిఫ్టీ 58 పాయింట్లు తగ్గి 25,364కు చేరింది. సెన్సెక్స్ 243 పాయింట్లు నష్టపోయి 82,773 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సూచీలో కొన్ని షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, జియో ఫైనాన్షియల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, లార్సెన్ అండ్ టూబ్రో, హీరో మోటార్‌కార్ప్ లిమిటెడ్ ఉన్నాయి. అయితే, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, టైటాన్ కంపెనీ, హిందాల్కో షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మరోవైపు, అదానీ గ్రూప్‌కు సంబంధించిన పరిణామాలు మార్కెట్‌ను కదిలిస్తున్నాయి. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా గౌతమ్ అదానీకి క్లీన్‌చిట్ ఇచ్చింది. అదానీ కంపెనీలు షేర్ల ధరలను కఅత్రిమంగా పెంచేందుకు అవకతవకలు జరిగాయని అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు దొరకలేదని స్పష్టం చేసింది. ఈ పరిణామంతో అదానీ గ్రూప్ షేర్లు జోరందుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్ సహా పలు అనుబంధ సంస్థల షేర్లు ఒక దశలో 10 శాతం వరకు పెరిగాయి.

# నేత బైరెడ్డి అభిమానుల..ఔదార్యం






– వందలాది మహిళలకు చీరెల పంపిణీ

(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : తెదేపా సీనియర్ నేత బైరెడ్డి రాజశేఖర రెడ్డి అభిమానులు మరోసారి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తమ అభిమాన నేత బైరెడ్డి రాజశేఖర రెడ్డి జన్మదిన సందర్భంగా నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో అభిమాని,వ్యాపారవేత్త వేముల శ్రీధర్ మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి నగరంలోని మహిళలు పెద్ద ఎత్తున బారులు దీరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన దాదాపుగా 500ల మందికి పైగా మహిళలకు శ్రీధర్,సురేష్, రమేష్,రాజి,బైరెడ్డి అభిమానులు చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తుగనే నిర్వాహకులు టోకెన్లను అందజేశారు. టోకన్లు లేని మహిళలకు సైతం వారు చీరెలను అందజేశారు. ఈ సందర్భంగా అభిమాని వేముల శ్రీధర్ మాట్లాడుతూ తమ అభిమాన,ప్రియతమ నేత బైరెడ్డి రాజశేఖర రెడ్డి జన్మదిన సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నామన్నారు. అంతే కాకుండా నంద్యాల ఎమ్పీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా సైతం సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ప్రతి వినాయక చవితి పర్వదినానికి గత 5 ఏళ్లుగా వినాయక ప్రతిమ ఏర్పటుకు తాను సహకరిస్తున్నానన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా ఫిర్యాదులను పరిష్కరించాలి

- వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి
- రూఫ్ లెవెల్ లో ఉన్న ఇళ్లను వారం లోపు పూర్తిచేయాలి
- ఇంటి పట్టాల కోసం దరఖాస్తుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




మనగళం, కర్నూలు సిటీ : అర్జీదారులు సంతృప్తిచెందేలా పిజిఆర్ఎస్ ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి పిజిఆర్ఎస్, పారిశుధ్య నిర్వహణ, ఉల్లి ఎన్యూమరేషన్, యూరియా సరఫరా, హౌసింగ్, ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్క్ ల ఏర్పాటు కొరకు భూమి గుర్తింపు తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ను సీరియస్ గా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉన్నత స్థాయిలో ఈ అంశంపై సమీక్ష జరుగుతోందన్న విషయం గుర్తించుకోవాలని సూచించారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి కాల్ సెంటర్ ద్వారా అర్జీ దారుల నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ బాగా లేదని, ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా వినాలని సమస్యను పరిష్కరించిన తరువాత ఎండార్స్మెంట్ ను వాట్సప్ ద్వారా అర్జీదారునికి పంపించి, ఫోన్లో మాట్లాడాలని కలెక్టర్ ఆదేశించారు.

వర్షాకాల పరిశుభ్రత కు సంబంధించి డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా చేయించాలన్నారు. పాఠశాలలో కమ్యూనిటీ హ్యాండ్ వాష్ అనే అవగాహన కార్యక్రమాలను కూడా చేయించాలన్నారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేసి క్లోరినేషన్ లాంటి కార్యక్రమాలను చేయించాలన్నారు. మూడవ శనివారం నాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. పాఠశాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఏ స్థితిలో ఉన్నాయో సంబంధిత శాఖల ఇంజనీర్ లతో వెరిఫై చేయించాలని, ఒకవేళ భవనం శిథిలమైన స్థితిలో ఉంటే వెంటనే మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ, ఐసిడిఎస్ పిడి లను ఆదేశించారు. పిల్లల రక్షణ ముఖ్యమని, ఇటీవల గోడ కూలి మృతిచెందిన విద్యార్థి అంశాన్ని ప్రస్తావించారు. ముందుగానే జాగ్రత్త పడాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి రూఫ్ లెవెల్ లో ఉన్న 1565 ఇళ్లను వారం లోపు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోనెగండ్ల, పత్తికొండ, ఓర్వకల్లు, కోసిగి తదితర మండలాలు ఇళ్ళ నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నాయన్నారు..వచ్చే వీడియో కాన్ఫరెన్స్ నాటికి ఇళ్ల నిర్మాణాలలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటి పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు.

రైతులకు అవగాహన కల్పించాలి : రైతులు ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాత కోసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎర్లీ ఖరీఫ్ సీజన్ లో వర్షాల కారణంగా దెబ్బ తిన్న ఉల్లి పంట కి ఎన్యూమరేషన్ ప్రక్రియ జాగ్రత్తగా చేయాలని, పెండింగ్ లో ఉన్న మండలాలు త్వరితగతిన పూర్తి చేసి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పంపిణీకి సంబంధించి సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. యూరియా రిక్వైర్మెంట్ ఉన్న చోట సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్– 2 కు సంబంధించి రూపొందించిన అంగీకార్ 2025 పోస్టర్లను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా వ్యక్తిగత పరి శుభ్రత కుటుంబ పరిశుభ్రత సామాజిక పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఈ రోజు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరాముడు మరియు డిస్టిక్ మేనేజర్ సివిల్ సప్లైస్ ఎంపీడీవో అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి వర్కూరు జిల్లా పరిషత్ హైస్కూల్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో స్వచ్ఛత హీ హీ సేవా కార్యక్రమాల షెడ్యూల్ గురించి అదే విధంగా ఈరోజు వ్యక్తిగత పరి శుభ్రత మరియు టాయిలెట్స్ క్లీనింగ్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పిల్లలతో మాట్లాడి వ్యక్తిగత పరిశుభ్రత మీద కుటుంబ పరిశుభ్రత సామాజిక పరిశుభ్రత అంశాల మీద మాట్లాడి అవగాహన కల్పించారు అదేవిధంగా సంబంధిత మండల స్పెషల్ అధికారి వర్క్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా తనిఖీ చేశారు అలాగే హై స్కూల్ ప్రాంగణంలోని టాయిలెట్స్ ను కూడా సందర్శించి సంతృప్తి చెందడం జరిగింది అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరాముడు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లను కలిసి హాస్పిటల్ లో జరిగిన అభివృద్ధి గురించి అలాగే అక్కడ జరిగే నిత్య ప్రణాళిక గురించి డ్యూటీ డాక్టర్స్ విషయాలు పేషెంట్స్ ఎంతమంది వస్తున్నారు అనే విషయాలన్నింటినీ సూపర్డెంట్ నాగరాజు అడిగి తెలుసుకున్నారు ప్రజలు హాస్పిటల్ కి వచ్చేటువంటి వారికి సరైనటువంటి సేవలు అందించవలసిందిగా వైద్య సిబ్బంది అందరికీ కూడా సూచనలు ఇవ్వడం జరిగినది.



# ఐహెచ్ఆర్ సీఐ ఏపీ ప్రధాన కార్యదర్శిగా మక్బూల్ బాషా



మనగళం, కర్నూలు సిటీ : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ఏపీ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ మక్బూల్ బాషాను నియమించారు. పద్దెనిమిదేళ్లు జర్నలిస్టుగా మక్బూల్ బాషా అందజేసిన సేవలకు గుర్తింపు లభించిందని స్నేహితులు, సన్నిహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా నేషనల్ జాయింట్ సెక్రెటరీ పురుషోత్తం రెడ్డికి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన మక్బూల్ బాషా తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతగా నిర్వర్తిస్తానన్నారు. మానవ హక్కులపై ప్రచారం చేస్తామన్నారు. అసలు మానవ హక్కులు అంటే ఏంటి.. మానవులు హక్కులు ఎలా వినియోగించుకోవాలి... అనే విషయాలపై సమాజంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాల్యవివాహాలు అరికట్టే దిశగా నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు తన వంతుగా వీలైనంత సహాయం చేస్తానని తెలిపారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలపై అదానీ గ్రూప్‌కు సెబీ క్లీన్ చిట్

మనగళం, : అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన స్టాక్ మానిప్యులేషన్ ఆరోపణలపై బిలియనీర్ గౌతమ్ అదానీ, ఆయన గ్రూప్‌పై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గురువారం క్లీన్‌చిట్ ఇచ్చింది. అదానీ గ్రూప్ దాని లిస్టెడ్ కంపెనీలలోకి నిధులను మళ్లించినట్టు ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొంది. చేసిన ఆరోపణలను హిండెన్‌బర్గ్ రుజువు చేయలేకపోయిందని స్పష్టం చేసింది. రెండు వేర్వేరు ఆర్డర్లలో.. ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ మానిప్యులేషన్, పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనల ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిగిందని, అవన్నీ నిరాధారమైనవని తేలాయని సెబీ వెల్లడించింది. 2023, జనవరిలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను మేనిప్యూలేట్ చేస్తోందని, అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతోందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్‌లోని వివిధ కంపెనీల నుంచి నిధులను స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ చేసిన అదానీ పవర్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు నిధులు సమకూర్చడానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లను ఒక మార్గంగా ఉపయోగించారని ఆరోపించింది. అదానీ గ్రూప్ కంపెనీలతో జరిగిన లావాదేవీలలో ఎటువంటి నిబంధనల ఉల్లంఘనా జరగలేదని సెబీ బోర్డు సభ్యుడు కమలేష్ సి వర్ష్ణీ అన్నారు. పెట్టుబడిదారులను తప్పుదారి పట్టించే సెక్యూరిటీలు లేదా నియంత్రణను స్వాధీనం చేసుకోవడంలో ఎటువంటి ఉల్లంఘనలు లేవని కూడా సెబీ గుర్తించింది. కాబట్టి అదానీ సంస్థలు లేదా నిర్వాహకులపై బాధ్యులను చేయడానికి లేదా జరిమానాలు విధించడానికి ఎటువంటి ఆధారాలు లేవని సెబీ నిర్ధారించింది. అదానీ గ్రూప్ రుణాలను వడ్డీతో సహా తిరిగి చెల్లించిందని, ఎక్కడా కూడా నిధులను పక్కదారి పట్టించిన ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అప్పట్లో హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణల కారణంగా అదానీ గ్రూప్ భారీగా సంపదను కోల్పోయింది. ఆ సమయానికి ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్న వ్యక్తిగానూ ఎదుగుతున్న గౌతమ్ అదానీ ఒక్కసారిగా టాప్–10 దిగువకు పడిపోయారు. అదానీ గ్రూప్ సంపద 150 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువగానే క్షీణించింది. ఆ తర్వాత అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడినట్టు ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ కూడా నివేదికను ఇచ్చింది. ఆ తర్వాత నుంచే కుప్పకూలిన అదానీ గ్రూప్ షేర్లు క్రమంగా నిలదొక్కుకున్నాయి. ఇప్పుడు సెబీ ఇచ్చిన క్లీన్ చిట్‌తో కంపెనీ షేర్లు మళ్లీ పుంజుకునే అవకాశాలు ఉన్నాయి.

# క్రెడిట్ కార్డు యూజర్లకు బ్యాడ్ న్యూస్.. రెంట్ పేమెంట్స్ ఆపేసిన ఫిన్‌టెక్

మన గళం : క్రెడిట్ కార్డ్.. ఈ రోజుల్లో ఇది చాలా కామన్ గా దాదాపు ఉద్యోగులందరి వద్ద ఉంటోంది. వచ్చే జీతం సరిపోక.. ఇతర అవసరాల కోసం క్రెడిట్ కార్డు నుంచి డబ్బు తీసుకుని వాడుకునే వారెందరో ఉన్నారు. అయితే ఇందులో ఉండే రెంట్ పేమెంట్ ఆప్షన్ ను భారీస్థాయిలో వినియోగిస్తూ.. నగదు కొరత అవసరాలను తీర్చుకుంటున్నారు. క్రెడిట్ కార్డు ద్వారా మరో అకౌంట్ కు అమౌంట్ ను ట్రాన్స్ఫర్ చేసి.. తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. దీనిపై ఆర్బీఐ తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్ తో ఆ సేవలకు బ్రేక్ పడినట్లయింది. ప్రముఖ ఫిన్ టెక్ సంస్థలైన ఫోన్ పే, పేటీఎం, క్రెడ్.. రెంట్ పేమెంట్ సేవల్ని ఆపివేశాయి. దీంతో క్రెడిట్ కార్డు దారులు ఆల్టర్నేటివ్ ఆప్షన్స్ ను చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. క్రెడిట్ కార్డు దారులు రెంట్ పేమెంట్ ఆప్షన్ ద్వారా తమ నగదు అవసరాలను తీర్చుకుంటున్నారన్న విషయాన్ని కొన్నిబ్యాంకులు ముందుగానే గుర్తించాయి. వంటి సంస్థలు ఈ తరహా చెల్లింపులకు 1 శాతం ఫీజును వసూలు చేస్తున్నాయి. పైగా రివార్డు పాయింట్లను కూడా ఆపేశాయి. కొన్ని ఫిన్ టెక్ సంస్థలు సైతం కొన్నాళ్లు ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రెంట్ పేమెంట్ ఆప్షన్ ను ఆపి.. స్ట్రిక్ట్ కేవైసీ రూల్స్ తో తిరిగి ప్రారంభించాయి.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310